ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
గురువారం 16 జనవరి 2025


కొత్తూర్ : గాలిపటాలు ఎగురవేస్తున్న కుటుంబ సభ్యులు

అంబరాన్నంటిన సంబురాలు

ఉల్లాసంగా ఉత్సాహంగా సంక్రాంతి వేడుకలు

లోగిళ్లలో కనువిందు చేసిన రంగవల్లులు


కొత్తూర్: మైసిగండిలో ఇంటి ఎదుట పాలు పొంగిస్తున్న కుటుంబ సభ్యులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. మూడు రోజుల ముచ్చటైన పండగను బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి ఆట పాటలతో సరదాగా చేసుకున్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమను సంప్రదాయంగా జరుపుకు న్నారు. మహిళలు లోగిళ్లలో అందమైన ముగ్గులు వేసి వాటి మధ్య గొబ్బెమ్మలు పెట్టి పసుపు, కుంకుమ, రేగుపండ్లు, నవధాన్యాలతో అందంగా అలంకరించారు. సిరులు కలగాలని ఇంటి ఎదుట చెరుకు గడలు ఉంచి పాలు పొంగించారు. కొందరు ఆల యాల్లో ప్రత్యేక పూజలు చేశారు. తీపి వంటలు చేసుకొని ఆరగించారు. పిల్లలు, పెద్దలు పతంగులు ఎగురవేస్తూ కేరింతలు కొట్టారు.

రంగారెడ్డి అర్బన్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి)


యాచారం : నజ్దిక్‌సింగారంలో ముగ్గులు వేస్తున్న మహిళలు


శంకర్‌పల్లి : పతంగులను ఎగురవేస్తున్న చిన్నాపెద్దలు


ఆమనగల్లులో మహిళ వేసిన ముగ్గు


నందిగామ మండలం కేంద్రంలోని పాత జాతీయ రహదారిపై కమ్ముకున్న పొగమంచు

హజ్రత్ జేపీ దర్గాలో.. గుసూల్ ఏ షరీఫ్

» హాజరైన ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే


దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

కొత్తూర్, జనవరి 15:(ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ఇన్ము ల్‌నర్వ గ్రామ శివారులోని హజ్రత్ జహంగీర్‌పీర్ దర్గాలో బుధవారం గుసూల్ ఏ షరీఫ్ కార్యక్ర మాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈనెల 16నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకుని ఒక రోజు ముందుగా దర్గాలోని సమాధులను క్షీరాభిషేకం నిర్వహించి, చాదర్లు సమర్పించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ ఈట గణేష్, ఇన్ముల్‌నర్వ మాజీ సర్పంచులు మిట్టు నాయక్, అజయ్‌నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, కడెంపల్లి శ్రీనివాస్, బి.దేవేందర్‌యాదవ్, పెంటనోళ్ల యాదగిరి, శివచారి, ఇంద్రాసేనారెడ్డి, గోపాల్‌నాయక్, జంగయ్యయాదవ్, నవాజ్ పాల్గొన్నారు.



పకడ్బందీగా బందోబస్తు

» ఏసీపీలు శ్రీనివాస్‌రావు, నాగభూషణం

కొత్తూర్, జనవరి 15:(ఆంధ్రజ్యోతి) :ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులోని జేపీ దర్గా ఉర్సు నేపథ్యంలో పోలీస్ బందోబస్తు పగడ్బందీగా నిర్వహిం చాలని శంషాబాద్ జోన్ ఏసీపీ శ్రీనివాస్‌రావు, ట్రాఫిక్ ఏసీపీ నాగభూ షణం సూచించారు. బుధవారం దర్గాలో స్థానిక ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మా రావు అధ్యక్షతన నిర్వహించిన పోలీసుల సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దర్గా సమీపంలోకి వాహనాలు రాకుండా జాగత్తలు తీసుకోవాలన్నారు. పోలీసులు సూచించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు దర్గా పరిసరాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో శంషాబాద్ సీఐలు నరేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, షాద్‌న గర్ డీఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రైతుకు భరోసా


సాగు భూమికే పెట్టుబడి సాయం

16 నుంచి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో అధికారుల పర్యటన


21 నుంచి 24 వరకు గ్రామ, వార్డు సభల్లో చర్చించి ఆమోదం

సాగు చేయని భూముల గుర్తింపునకు నేటి నుంచి సర్వే

రైతు భరోసా పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈసారి సాగుకు యోగ్య మైన భూములకు మాత్రమే పెట్టుబడి సాయం ఇవ్వాలని సర్కార్ నిర్ణయించింది. ఇందుకోసం సాగులో లేని భూములను గుర్తించాలని అధికా రులకు ఆదేశాలు జారీ చేసింది. నేటి నుంచి క్షేత్రస్థాయిలో భూ సర్వే చేపట్టేందుకు రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు సిద్ధమయ్యారు.



భూముల వివరాలు (ఎకరాల్లో)
భౌగోళిక విస్తీర్ణం 12,42,504
వ్యవసాయోగ్యమైనది 8,85,547
తడి భూమి 2,28,216
పొడి భూమి 3,29,352



రంగారెడ్డి అర్బన్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి) : అన్నదాతలకు రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం వ్యవసాయ, వ్యవసాయేతర భూములను గుర్తించాలని అధికా రులను ఆదేశించింది. దీంతో ఈ నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవ సాయ శాఖల అధికారులు గ్రామాల్లో సంయుక్తంగా సర్వే చేపట్టేందుకు రెడీ అయ్యారు. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ, వార్డు సభల్లో చర్చించి ఆమోదం తెలపనున్నారు.

గత సీజన్‌లో...

గత సీజన్‌లో జిల్లాలో 3.04 లక్షల మంది రైతులకు రూ.343.97 కోట్లు రైతుబంధు కింద రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఇందులో వ్యవసాయేతర భూములు కూడా ఉన్నాయి. పెట్టుబడి సాయం వృథా అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు యోగ్య మైన భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తింప చేయాలని నిర్ణ యించింది. జిల్లా వ్యాప్తంగా 83 వ్యవ సాయ క్లస్టర్లు ఉండగా, ప్రభుత్వం నిర్దే శించిన గడువులోగా పంటల సాగుకు యోగ్యం కాని భూములను గుర్తించేం దుకు అధికారులు క్షేత్రస్థాయిలోకి

మిగతా 8వ పేజీలో...

సమాచారం

బీజేపీ పట్నం మున్సిపల్ అధ్యక్షుడిగా మహేందర్

ఇబ్రహీంపట్నం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఇబ్రహీంపట్నం మున్సి పల్ బీజేపీ అధ్యక్షుడిగా ముత్యాల మహేందర్‌ను నియమించారు. బీజేపీ సంస్థాగత ఎన్నికల ఇన్‌చార్జి ఎడ్ల అశో క్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం స్థాని కంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్య తలు అప్పగించినందుకు పార్టీ బలోపే తానికి తన వంతుగా కృషి చేస్తాన న్నారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటా మని ఆయన అన్నారు.

బీజేపీ షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడిగా...

రెండోసారి హరిభూషణ్ పటేల్

షాద్‌నగర్ అర్బన్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): బీజేపీ షాద్‌నగర్ పట్ట ణశాఖ అధ్యక్షుడిగా కొరమోని హరి భూషన్ పటేల్ రెండో సారి ఏకగ్రీ వంగా ఎన్నికైనారు. హరి భూషన్ ఎన్నికను జిల్లా బిజెపి ఎన్నికల అధి కారి అశోక్‌రెడ్డి అధికారికంగా ప్రకటిం చారు. దాంతో బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్యలు హరిభూషన్‌ను సన్మానించారు. పట్టణ శాఖ అధ్యక్షు డిగా హరిభూషన్ బాధ్యతలు చేపట్టిన తరువాత షాద్‌నగర్ పట్టణంలో బిజెపి బలపడిందని అభినందించారు.

నమ్మిస్తారు.. కాజేస్తారు!

- ఏటీఎంలే టార్గెట్‌గా చోరీలు అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్
- 140 ఏటీఎం కార్డులు, 4 సెల్ ఫోన్లు, రూ.2.38 లక్షల నగదు స్వాధీనం

వివరాలు 7లో...

గ్రంథాలయాన్ని ప్రారంభించండి మహాప్రభో..!

అద్దె భవనంలో కొనసాగింపు

బీరువాలకే పరిమితమైన పోటీ పరీక్షల పుస్తకాలు

ఇబ్బందుల్లో యువతీ, యువకులు


తాళం వేసి ఉన్న కొత్తూర్ నూతన గ్రంథాలయ భవనం

బిల్లు రాలేదని భవనానికి తాళం వేసిన కాంట్రాక్టర్

కొత్తూర్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): లక్ష లాది రూపాయలు వెచ్చించి అత్యాధునిక హంగులతో కొత్తూర్‌లో గ్రంథాలయ నూతన భవనాన్ని నిర్మించారు. ఇది పూర్తయ్యి ఏడాది అవుతున్నా ప్రారంభానికి నోచుకోలేదు. బిల్లు రాలేదని సదరు కాంట్రాక్టర్ గ్రంథాలయ భవనానికి తాళం వేసుకొని పత్తా లేకుండా పోయాడు. దేవుడు కరుణించినా పూజారి కరుణించలే డన్న చందంగా తయారైంది గ్రంథాలయ నూతన భవన ప్రారంభం. ఇప్పటికైనా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవ చూపి గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని పాఠ కులు వేడుకుంటున్నారు. గతంలో ఉన్న కొత్తూర్ గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో అత్యాధునిక హంగు లతో నిర్మించాలనే ఉద్దేశంతో గత బీఆర్ ఎస్ ప్రభుత్వం 2022 సంవత్సరంలో రూ.75లక్షల నిధులు మంజూరు చేసింది. అప్పటి మంత్రి సబితాఇంద్రారెడ్డి,

మిగతా 8వ పేజీలో...


అద్దె గదిలో కొనసాగుతున్న గ్రంథాలయం

నెలాఖారులోగా ప్రారంభిస్తాం



కొత్తూర్ నూతన గ్రంథాలయ భవనాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి నెలఖారులోగా ప్రారంభిస్తాం. కాంట్రాక్టర్‌కు రావాల్సిన డబ్బును త్వరలో అందజేస్తాం. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తప్పిదం వల్లే నూతన భవనాలు ప్రారంభానికి నోచుకోవడం లేదు. గ్రంథాలయం ప్రారంభించి యువతీ, యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

ఎల్గుంటి మధుసూదన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

» ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ప్రత్యేక అధికారి సుధారాణి


సమావేశంలో మాట్లాడుతున్న సుధారాణి

కందుకూరు,జనవరి 15 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కా ర్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు లబ్ధిదా రుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని ఆర్డీవో కె.జగదీశ్వర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సుధారాణి సూచించారు. బుధవారం ఎంపీడీవో సరిత, తహసీల్దార్ కె.గోపాల్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, ఉపాధి హామీ పథకం అధి కారులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా అధికారులు మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. భూ సర్వే సమ యంలో డిజిటల్ మ్యాప్ ద్వారా రైతులకు అవ గాహన కల్పించాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు దరఖాస్తులు చేసుకున్న వారి నివేదికలను ఇప్పటివరకు కొన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ చేయలేదని, ఆ ప్రక్రియ వెంటనే చేపట్టాలన్నారు. అలాగే ఇంది రమ్మ ఆత్మీయ భరోసా, కొత్తరేషన్‌కార్డుల లబ్ధి దారుల ఎంపికను ఈనెల 16 నుంచి 20వరకు గ్రామాల్లో పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఆర్‌డ బ్ల్యుఎస్ డీఈ జగన్మోహన్‌రెడ్డి, ఎంపీవో గీత, అధికారులు పాల్గొన్నారు.





ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టేన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్- అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టేన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్- అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

నిరుపయోగంగా

బీసీ సంక్షేమ హాస్టల్

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా భవనం

వృథాగా లక్షల రూపాయల విలువైన పరికరాలు

పట్టించుకోని సంబంధిత అధికారులు



ఖాళీగా దర్శనమిస్తున్న బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ భవనం

కీసర, జనవరి9(ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు వందల మంది చదువుకున్న సరస్వతీ నిలయం.. ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. విద్యార్థులు ఖాళీ సమయంలో ఆటలు ఆడిన స్థలం ఇప్పుడు అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. కీసరలో నిరుపయోగంగా దర్శనమిస్తున్న బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ దుస్థితిపై కథనం. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసరలో పదేళ్ల క్రితం బీసీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం పక్కన ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని నిర్మించారు. 2014 నుంచి ఆ భవనం అందుబాటులోకి వచ్చింది. అందులో ఎంతోమంది విద్యార్థులు విద్యనభ్యసించారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడంతో కీసర బీసీ సంక్షేమ హాస్టల్‌లో చదువుకునే విద్యార్థులను మేడ్చల్ గురుకులానికి తరలించారు. విద్యార్థులను తరలించి కూడా దాదాపు ఐదేళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ఈ హాస్టల్ నిరుపయోగంగానే ఉంది. దీంతో హాస్టల్‌తో పాటు పరిసరాలు అసాంఘీక కార్యాకలాపాలకు అడ్డాగా మారాయి.

కరువైన కనీస పర్యవేక్షణ

అప్పట్లో విద్యార్థుల మంచినీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్, నిరంతరం విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ పరికరాలు వృథాగా దర్శనమిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రాత్రిళ్లు విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ, సిగిరెట్లు కాల్చుతున్నారు. ఖాళీగా ఉండటంతో చుట్టు పక్కల నివసించే జనాలు చెత్తను సైతం వేస్తున్నారు. జనాలే అనుకుంటే అధికారులు కూడా అదే తీరును అవలంభించారు. గతేడాది జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఉపయోగించిన ఎన్నికల సామగ్రిని కూడా భవనం గదుల్లో ఇష్టానుసారంగా వదిలేశారు. పరిసర ప్రాంతాలల్లో అన్నీ ప్రభుత్వ కార్యాలయలే ఉన్నా.. చుట్టూ ప్రభుత్వ ఉన్నతాధికారులే తిరుగుతున్నా.. హాస్టల్ భవనాన్ని మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇంత జరుగుతున్నా సంబంధిత బీసీ సంక్షేమ శాఖ అధికారులకు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం.



శిథిల స్థితిలో మరుగుదొడ్లు



వృథాగా దర్శనమిస్తున్న వాటర్ ఫిల్టర్

త్వరల్లో భవనాన్ని పరిశీలిస్తాం

నిరుపయోగంగా ఉన్న బీసీ బాలికల సంక్షేమ హాస్టల్ భవనాన్ని త్వరలో పరిశీలిస్తాం. హాస్టల్‌లో చదువుకునే విద్యార్థులను గురుకుల పాఠశాలలకు తరలించారు. దాంతో భవనం ఖాళీగా ఉంది. త్వరలో భవనాన్ని పరిశీలించి, నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తాం.

-ఇందిర, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి , మేడ్చల్ జిల్లా

చైనా మాంజాతో బాలుడికి గాయం



బంట్వారం, జనవరి15 (ఆంధ్రజ్యోతి): చైనా మాంజతో ఓ బాలుడికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని బొపునారం గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొపునారం గ్రామానికి చెందిన ఐనెల్లి అనంతయ్య కొడుకు ధనూష్ స్థానిక పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నాడు. పండగా నేపథ్యంలో ఇంటిదగ్గర గాలిపటంతో ఆడుతున్న సమయంలో కాలికి చైనా మంజా చిక్కుకోవడంతో కాలికి తీవ్ర గాయమైంది. వెంటనే కుటుంబ సభ్యులు సమీపంలోని కర్ణాటక రాష్ట్రం కుంచావరం ప్రభుత్వ కమ్యునిటి దవాఖానకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స నిర్వహించగా, మెరుగైన చికిత్స నిమిత్యం తాండూరుకు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి నెమ్మదిగానే ఉందని తెలిపారు.

లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలి



తహసీల్దార్ కిషన్‌నాయక్

దుద్యాల, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): దుద్యాల మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా చేపట్టాలని దుద్యాల తహసీల్దార్ కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం నుంచి ఆదివారం వరకు జరిగే సర్వేలో 629 మంది లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను పొరపాట్లు లేకుండా నమోదు చేయనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్‌బాబు ఉన్నారు.

పేద విద్యార్థినికి మాజీ ఎమ్మెల్యే చేయూత



విద్యార్థిని లక్ష్మికి ఆర్థికసాయం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): విద్యకు పేదరికం అడ్డుకాదని పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు. పరిగి మండలం లక్నాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ కుతూరు లక్ష్మి ఎంబీబీఎస్ సాధించింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి బుధవారం లక్ష్మిని సన్మానించి రూ.50 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని ముందుకుసాగితే ఏదైనా సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఎం.అశోక్, మాజీ ఎంపీపీ అరవింద్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆర్.అంజనేయులు, నాయకులు బి.ప్రవీణ్‌రెడ్డి, నాయకులు ఎదిరె కృష్ణ వారాల రవీంద్ర, రవికుమార్, మాదారం మాజీ సర్పంచ్ బి.రాములు తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో ఆలయానికి తరలిన గ్రామస్తులు

చేవెళ్లలో ఘనంగా బోనాలు

చేవెళ్ల, జనవరి 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నల్ల పోచమ్మ, రేణుకా ఎల్లమ్మ బోనాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏడాది ఎంతో సంప్రదాయబద్ధంగా నిర్వహించే బోనాల ఉత్సవాలను ఈసారి కూడా గ్రామస్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాల ఊరేగింపు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పుదరువుల కోలాహలంతో ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రోకలిబండతో మోది తండ్రిని చంపిన కొడుకు



హన్మంతు మృతదేహం

మూడుచింతలపల్లి, జనవరి 15(ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసైన కొడుకు తండ్రిని రోకలి బండతో తలపై మోది ఇటుకతో దాడి చేసి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శామీర్‌పేట్ మండలంలోని పెద్దమ్మ కాలనీలో ఆలకుంట్ల హన్మంతు(50) కుటుంబ సభ్యులతో నివాసం ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కొడుకు నరసింహ కుటుంబ కలహాలతో భార్యను విడిచి పెట్టి తల్లిదండ్రుల వద్ద ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మద్యానికి బానిసై రోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చి తల్లిదండ్రులతో గొడవ పడేవాడు. తల్లి యాదమ్మ, కూతురు రాధమ్మకు చిన్న వివాదం జరిగింది. అ సమయంలో ఆ పక్కనే ఉన్న చేపల అక్వేరియంను తల్లి తాకడంతో కింద పడి పగిలిపోయింది. మద్యం మత్తులో ఉన్న కొడుకు నర్సింహ తల్లిపై ఆగ్రహంతో రోకలి బండతో దాడి చేసి పొట్ట, కాళ్లపై బలంగా కొట్టాడు. దీంతో ఆమె కేకలు పెడుతూ కింద పడిపోయింది. ఈ క్రమంలో దాడిని ఆపేందుకు వచ్చిన తండ్రి హన్మంతు రావడంతో ఆయనపై కూడా అదే రోకలి బండతో తల, నుదుటిపై బలంగా కొట్టాడు. కాగా, పారిపోయేందుకు ప్రయత్నించిన హన్మంతుపై ఇటుకతో తలపై కొట్టాడు. ఈ ఘటనలో హన్మంతుకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించేందుకు యాదమ్మ 108 అంబులెన్స్‌ను సంప్రదించింది. అక్కడికి వచ్చిన 108 సిబ్బంది అప్పటికే హన్మంతు మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు నర్సింహను పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

కల్యాణ వైభోగం

ఘనంగా గోదాదేవి రంగనాథ స్వామి పరిణయం

పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు

కడ్తాల్/కొత్తూర్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా ఖ్యాతిగాంచిన కడ్తాల మండలం మక్తమాదారం వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీగోదాదేవి, రంగనాథ స్వామి కల్యాణోత్సవం బుధవారం కనుల పండువగా నిర్వహించారు. దేవాలయాన్ని పచ్చటి తోరణాలు, రంగురంగుల పుష్పాలతో శోభాయామానంగా అలంకరించారు. మక్తమాదారంతో పాటు సమీప గ్రామాల మహిళలు, భక్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అనువంశిక ధర్మకర్త తిరుమల వింజమూరు రామానుజాచార్యు ఆధ్వర్యంలో భక్తులకు విశాల వసతులు ఏర్పాటు చేశారు. పండితులు రామానుజాచార్యులు, ఆదిత్యాచార్యులు, వెంకట్‌రంగాచారిల ఆధ్వర్యంలో మేళ తాళాలు, బాజా భజంత్రీలు, మంత్రోచ్ఛరణల మధ్య గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణం జరిపించారు. మహిళలు తలంబ్రాలతో కళ్యాణానికి హాజరయ్యారు. ధనుర్మాస పూజల్లో భాగంగా నిర్వహించిన కల్యాణం అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వేణుగోపాల స్వామి రథోత్సవం, నివేదన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రథోత్సవం, స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీత, మాజీ ఎంపీటీసీలు బొప్పిడి గోపాల్, రంగయ్య, మంజులచంద్ర మౌళి, మాజీ సర్పంచ్ సులోచన సాయిలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, నాయకులు నర్సింహగౌడ్, బాల్‌రాజ్ చెన్నయ్య, మల్లేశ్ , గురుమూర్తి, ప్రభాకర్, శ్రీను, నారాయణ, వెంకటయ్య, పవన్, రాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కొత్తూర్ మండల పరిధిలోని పెంజర్ల గ్రామ శివారులో వెలసిన శ్రీఅనంతపద్మనాభస్వామి దేవాలయంలో ధనుర్మాసంలో భాగంగా మంగళవారం అలయ కమిటీ చైర్‌పర్సన్ బెజవాడ అనితారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గోదాదేవి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పలువురు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాదేవి కల్యాణాన్ని వీక్షించిన వారికి అంతా శుభమే జరుగుతుందన్నారు. షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కల్యాణంలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచనకృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీలు మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, ఎమ్మె శ్రీలతసత్యనారాయణ, మాజీ ఎంపీపీ పి. మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దేశాల అంజమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారం శేఖర్‌రెడ్డి, జంగ నర్సింహ్మా, దయానంద్‌గుప్త, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ, బి. దేవేందర్‌యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్, దేశాల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్ : పట్టువస్త్రాలు తీసుకొస్తున్న మహిళలు



కొత్తూర్ : పెంజర్ల అనంత పద్మనాభస్వామి ఆలయంలో నిర్వహించిన గోదాదేవి కల్యాణంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

దైవ కార్యక్రమాలు శాంతికి దోహదం

ఆమనగల్లు, జనవరి 15(ఆంధ్రజ్యోతి): దైవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవాళి సన్మార్గ పురోగమనానికి, సమాజ శాంతి స్థాపనకు దోహదపడుతాయని పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దైవ కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరు తమ వంతు పాలు పంచుకోవాలని కోరారు. కడ్తాల మండల మైసిగండి మైసమ్మ దేవాలయాన్ని బుధవారం శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. మైసమ్మ దేవతకు పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి నివేదిస్తామని తెలిపారు. కార్యక్రమంలో హీరాసింగ్ నాయక్, జవహర్‌లాల్‌నాయక్, శేఖర్‌గౌడ్, మల్లేశ్ నాయక్, తులసీరామ్ నాయక్, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.



ఎదులాబాద్‌లో గోదా సమేత మన్నారు రంగనాయకస్వామి కల్యాణంలో మాంగల్యాన్ని చూపుతున్న పండితుడు

కనుల పండువగా..

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా, ఘట్‌కేసర్ మండలం, ఎదులాబాద్‌లోని గోదా సమేత శ్రీమన్నారు రంగనాయక స్వామి కల్యాణం కనుల పండువగా జరిగింది. ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో గోదాదేవి, రంగనాకయక స్వామి ప్రతిమలను ప్రత్యేకంగా ఆలంకరించి ప్రతిష్ఠించారు. అరటి, మామిడి కొమ్మలు, రంగురంగుల పూలతో కల్యాణ మండపాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. ఆలయధర్మకర్తలు తలంబ్రాలు, పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణంలో భాగంగా వేదపండితులు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధన, జిలకరబెల్లం గురించి భక్తులకు వివరించారు. అనంతరం మాంగళ్యంను భక్తులకు చూపించి స్వామివారు గోదాదేవికి మాంగళ్యధారణ జరిపించారు. గోవింద-గోవిందా నామస్మరణతో ఆలయ ప్రాంగణమంత మార్మోగింది. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు టీపీ లక్ష్మణాచార్యులు, టీపీ రాజగోపాలచార్యులు, పురుషోత్తమాచార్యులు, అనంతసేనామాచార్యులు, గోవిందాచార్యులు, శేషాచార్యులు, రఘునాధాచార్యులు, అచ్యుతాచార్యులు, పవనాచార్యులు, శ్రీపతిచార్యులు, సీఐ పరశురాం, ఎస్ఐ శేఖర్, తదితరలుఱ పాల్గొన్నారు.



గోదాదేవి తిరుచ్చి ఉత్సవం నిర్వహిస్తున్న పురోహితులు

వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

కొడంగల్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): పేదల తిరుపతిగా పేరొందిన కొడంగల్ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. మాడ వీధుల్లో ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. కనుమ సందర్భంగా అమ్మవారి నోము చేశారు. కొడంగల్ పట్టణంతోపాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలి



షాబాద్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో అపర్ణ

యాచారం/షాబాద్/చౌదరిగూడ/ఆమనగల్లు/మొయినాబాద్ /కేశంపేట/ కడ్తాల్/ ఆమనగల్లు, జనవరి 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ పేద కుటుంబానికి వర్తింజేసేలా ఉద్యోగులు, అధికారులు చొరవ తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సంధ్యారాణి అన్నారు. బుధవారం యాచారం మండల పరిషత్‌కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డుల జారీ ప్రక్రియలపై ఆయా శాఖల అధికారులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ టి.అయ్యప్ప, వ్యవసాయాధికారి సందీప్‌కుమార్, ఏపీవో లింగయ్య, ఆర్ఐలు మురళి, రామకృష్ణ తదితరులున్నారు. పథకాలకు సంబంధించి వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో అపర్ణ అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏవో వెంకటేశం, డీటీ మధు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, నూతన రేషన్ కార్డుల జారీ కోసం గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారుల వివరాలను పక్కాగా చేపట్టాలని జిల్లేడ్ చౌదరిగూడ ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. బుధవారం కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఐకేపీ, రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారుల వివరాలను 16 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల్లో ఫీల్డ్ సర్వే చేసి లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్‌లు జగదీశ్వర్, రమేష్‌కుమార్, ఎంపీడీవో లక్ష్మీఅనురాధ, వ్యవసాయాధికారులు రాజేందర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ఎంపీవోలు హన్మంత్‌రెడ్డి, లాలయ్యలతో పాటు కార్యదర్శులు పాల్గొన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వ ఆదేశానుసారం ఆమనగల్లు మండలంలో గురువారం నుంచి సాగు భూములను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ లలిత తెలిపారు. రైతుభరోసా పథకంలో భాగంగా రోడ్లు, గుట్టలు, సాగుకు పనికిరాని భూములు, లే అవుట్లను గుర్తించేందుకు సర్వే చేపడుతున్నట్లు వివరించారు. సర్వేలో భాగంగా రాంనుంతల గ్రామంలో రెవెన్యు, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు లలిత చెప్పారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పథకాల అమలుపై రెవెన్యూ, వ్యవసాయ, పంచాయత్‌రాజ్ అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు, బుధవారం మొయినాబాద్ మండల పరిషత్‌కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అర్హులందరికీ పథకాలు అందజేయాలని కేశంపేట ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో పథకాల అమలుపై క్షేత్ర పరిశీలనపై గ్రామ స్థాయి అధికారులు ఏఈవో, వీఆర్‌ఏ, ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 16నుంచి 20 వరకు దరఖాస్తులను క్షేత్ర పరిశీలన చేయాలని సూచించారు. అలాగే 21, 22, 23 తేదీల్లో గ్రామ సభలు నిర్వహించి అర్హుల జాబితాను ప్రకటించాలని సూచించారు. తహసీల్దార్ మీర్ అజం అలీఖాన్, ఎంపీవో కిష్టయ్య, ఏవో శిరీష తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రైతుభరోసా, ఇందిరమ్మఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులకు లబ్దిదాల ఎంపిక ప్రభుత్వ నిబంధనలనకు లోబడి పారదర్శకంగా చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి, డీటీడీవో రామేశ్వరి దేవి, ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ ముంతాజ్‌లు కోరారు. కడ్తాల రైతు వేదికలో పథకాలపై కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులకు అవగాన సమావేశం నిర్వహించారు. లబ్ధిదారుల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను గుర్తించాలని ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ వసంత కోరారు. ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల, రేషన్‌కార్డుల లబ్దిదారుల జాబితా వెరిఫికేషన్‌పై సర్వేకు నియమించిన వార్డు ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు విక్రమ్‌రెడ్డి, కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, లక్ష్మణ్, కో-ఆప్షన్ సభ్యుడు పాష, సిబ్బంది సత్యనారాయణ, దామోదర్, ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నమ్మిస్తారు.. కాజేస్తారు!

ఏటీఎంలే టార్గెట్‌గా చోరీలు

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

140 ఏటీఎం కార్డులు, 4 సెల్‌ఫోన్లు, రూ.2.38 లక్షల నగదు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్

షాద్‌నగర్ రూరల్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): నిరక్షరాస్యులు, సీనియర్ సిటిజన్స్, మహిళలు టార్గెట్‌గా ఏటీఎంలలో చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిహార్‌కు చెందిన కరిమాన్ సహనీ(33), రూఫ్‌రేవ్ సహనీ(34), పంజాబ్‌కు చెందిన శహీన్ సమినీ(34) శంషాబాద్ మండల పరిధిలోని తొండుపల్లిలో నివాసముంటూ కూలీ పనులు చేసుకునేవారు. ఈక్రమంలో వారు డబ్బు సులువుగా సంపాదించాలని పథకం వేశారు. ముందుగా ఏటీఎం సెంటర్లలో మర్చిపోయిన, రిజెక్ట్ చేయబడిన ఏటీఎం కార్డులను సేకరించారు. ఏటీఎం వద్ద కాపుకాసి డబ్బు డ్రా చేయడానికి వచ్చిన నిరక్షరాస్యులు, సీనియర్ సిటిజన్స్, మహిళలను డబ్బు డ్రా చేస్తామని నమ్మించి.. వాళ్ల నుంచి ఏటీఎం కార్డులు తీసుకుని తమ వద్ద ఉన్న డూప్లికేట్ కార్డును పెట్టి పిన్‌నెంబర్ కొట్టమని చెబుతారు. డబ్బు రావడం లేదని డూప్లికేట్ కార్డు ఇస్తారు. వారు అక్కడి నుంచి వెళ్లగానే పని కానిచ్చేస్తారు. అదే కోవలో నందిగామ మండలం శ్రీనివాసులగూడెంకు చెందిన కుమ్మరి రాజు ఆగస్టు 5, 2024న షాద్‌నగర్ పట్టణంలోని జడ్చర్ల రోడ్డులో ఉన్న ఓ ఏటీఎంలో డబ్బులు తీసుకునేందుకు వెళ్లగా వారంతా అక్కడ మాటు వేసి అతడిని నమ్మించి కార్డు తీసుకొని డబ్బులు రావడం లేదని తిరిగి ఇచ్చారు. కొంత సేపటికి అతడి ఫోన్‌కు రూ.43,400 విత్‌డ్రా చేసినట్లు మెసేజ్ వచ్చింది. మరుసటి రోజు అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు నిందితుల నుంచి 140 నకిలీ ఏటీఎం కార్డులు, 4ఫోన్లు, రూ.2.38 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై శరత్‌కుమార్, క్రైమ్ కానిస్టేబుళ్లు మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు, రఫీ తదితరులు ఉన్నారు.



ఉమ్రా యాత్రకు తరలిన ముస్లింలు

శంషాబాద్ రూరల్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): అదృష్టం ఉన్నవారికి భగవంతుడి ఆశీస్సులు లభిస్తాయని ఇస్లామిక్ మతస్థుడు హఫీజ్ మొహ్మద్ ఫయాజ్ అలీ అన్నారు. దాదాపు 100 మందికి పైగా ఉమ్రా యాత్రకు వెళ్లేందుకు సిద్ధమైతే 50 మందికి మాత్రమే వెళ్లేందుకు అనుమతి లభించిందన్నారు. ఎవరికైతే దేవుడి అనుగ్రహం పొందాలని ఉంటుందో వారికే అదృష్టం లభిస్తుందనేందుకు ఇదో ఉదాహరణగా చెప్పవచ్చన్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి బుధవారం ఉమ్రా యాత్రకు బయలుదేరిన 50 మంది ప్రయాణికులను దగ్గరుండి తీసుకెళ్లారు. తన దగ్గరికి వచ్చిన వారిలో 50 మందికి మాత్రమే వీసా లభించిందని తెలిపారు. యాత్రికులు 15 రోజుల పాటు మక్కాలోని మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని తెలిపారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

కడ్తాల్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని లంబాడ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఘోరా పరాభవం తప్పదని ఆయన అన్నారు. కడ్తాల మండల కేంద్రంలో బుధవారం మండలానికి చెందిన బీజేపీ నాయకులు సరియా, వినోద్, హీరా నాయక్, కిరణ్‌ల ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి దశరథ్ నాయక్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల భ్రమలు తొలిగాయని అన్నారు. మోసం కాంగ్రెస్ నైజమని ఆయన ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమేనని అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ ఎప్పుడు పోరాడుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మాజీ సర్పంచ్‌లు తులసీరామ్ నాయక్, శ్వేతాభూనాథ్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ శారదా పాండునాయక్, నాయకులు రమణ, రమేష్, శ్రీను, సోమ్లా, దశరథ్, శ్రీను, దేవ, రాజు, కిరణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

బీఆర్ఎస్‌లో చేరికలు

దౌల్తాబాద్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో దాదాపు 20 మంది గులాబీ కండువా కప్పుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కుర్మని లక్ష్మయ్య, గుండెపల్లి భీమ్‌రెడ్డి, తోక అశోక్, చెన్నప్ప, నర్సప్ప, మల్కప్ప తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం సొంత నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో ప్రజలు విసుగు చెందారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. సొంత నియోజకవర్గంలో రైతులను పట్టించుకోని సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని ఏం ఉద్ధరిస్తాడని ప్రశ్నంచారు. ఈ నెల 17న చేవేళ్ల నియోజకవర్గం షాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్నాకు కొడంగల్ నియోజకవర్గంలోని రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోట్లమహిపాల్, మహిపాల్‌రెడ్డి, భీములు, పకీరప్ప, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దౌల్తాబాద్ మండలంలోని గుండెపల్లి, గుండాల, ఎల్‌టీ తండా, ఈర్లపల్లి, చెల్లాపూర్ గ్రామాల్లో పర్యటించిన ఆయన బాధిత కుటుంబాలను పరామర్శించారు. తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బోనాల పండగ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

76వ రోజుకు చేరిన రిలే దీక్షలు

తలకొండపల్లి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటుకోసం గట్టిప్పలపల్లి గ్రామస్థులు పోరాటం ఉధృతం చేశారు. పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. తలకొండపల్లి మండలం గట్టిప్పలపల్లి ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరహార దీక్షలు బుధవారం 76వ రోజుకు చేరాయి. దీక్షల్లో జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నేతలు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలకు సంఘీభావంగా నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే 11 కొత్త మండలాల్లో గట్టిప్పలపల్లిని చేర్చాలని జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్లు శరత్ చంద్ర, ఆంజనేయులు గౌడ్ లు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల వరకు గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని తెలిపారు. 9 గ్రామ పంచాయతీలను కలిపి మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎంపీ మల్లు రవి లు చొరవ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గణేశ్‌యాదవ్, వెంకటయ్య నాయక్, లక్ష్మణ్ నాయక్, దాసు, తిరుపతయ్య, అంజయ్య, రమేశ్, నర్సింహ గౌడ్, లక్యనాయక్, నర్సింహ, బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలను విస్తృతపరుస్తాం



దుప్పట్లు పంపిణీ చేస్తున్న చెన్నకిషన్‌రెడ్డి

ఆమనగల్లు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ సేవలను మారుమూల గ్రామాలకు మరింతగా విస్తృత పరుస్తామని లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ జి.చెన్నకిషన్ రెడ్డి అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల నిర్వాహణలో లయన్స్‌క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో అగ్రబాగాన నిలిచిందన్నారు. ఆనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం తిమ్మరాసి పల్లిలో వృద్దులు, దివ్యాంగులకు దుప్పట్లు , రగ్గుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెన్నకిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ సంపతి జన్నాధర్‌రెడ్డి సమకూర్చిన దుప్పట్లు, రగ్గులు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డిలతో కలిసి అందజేశారు. సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సేవా క్యాక్రమాల నిర్వాహణలో ఆమనగల్లు లయన్స్‌క్లబ్ గ్రామీణ క్లబ్ ఆదర్శంగా నిలిచిందన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ చైర్మన్ శ్రీశైలం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పర్వత్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కోశాధికారి నర్సింహ్మా, జిల్లా చైర్మన్ కె. రామ్ రెడ్డి, ఓంకారం, జూలూరి లింగయ్య, క్లబ్ పీఆర్‌వో పాష, సభ్యులు సురేందర్ రెడ్డి, శ్రీరామ్, దొడ్డ కృష్ణయ్య, యాదయ్య, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



వర్ధంతి సభలో మాట్లాడుతున్న యాదయ్య

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి

యాచారం, జనవరి 15(ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం అమరులైన నాయకుల ఆశయ సాధనకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సీపీఎం నాయకుడు నర్సింహ 23వ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. ప్రతీ కార్యకర్త మారుతున్న కాలానికనుగుణంగా నడచుకొని.. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమాలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ, జెడ్పీటీసీ పదవులను పార్టీ అభ్యర్థులు గెలుపొందేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు ఆదరణ ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, మండల నాయకులు విప్లవ్‌కుమార్, కె.జగన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు ధర్నాను విజయవంతం చేయాలి

శంకర్‌పల్లి, జనవరి 15(ఆంధ్రజ్యోతి): షాబాద్ మండల కేంద్రంలో నిర్వహించే రైతు ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శంకర్‌పల్లి మండలాధ్యక్షుడు గండిచెర్ల గోవర్దన్‌రెడ్డి, శంకర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డిలు కోరారు. శంకర్‌పల్లిలో వారు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ షాబాద్‌లో ఈనెల 17వ తేదీన రైతు సమస్యలపై మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలతో పాటు రైతులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. మాజీ సర్పంచులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్, నాయకులు మహేందర్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శ్రీనివాస్, అశోక్, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మొయినాబాద్ : ముగ్గులు వేస్తున్న మహిళలు


షాబాద్ : ముగ్గులు వేస్తున్న మహిళలు


ఆమనగల్లు : గాలి పటాలతో చిన్నారులు

సంక్రాంతి సంబురాలు

జిల్లావ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. మొదటి రోజు భోగి, రెండో రోజు సంక్రాంతి, మూడోరోజు కనుమను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు, యువతులు పట్టువస్త్రాలు ధరించి తెల్లవారుజాము నుంచే సందేశాత్మకమైన, సృజనాత్మకత ఉట్టిపడేలా, సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ముగ్గులు వేశారు. పలుచోట్ల మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆలయాలకు భక్తులు పోటెత్తారు.


కందుకూరు: మండల కేంద్రంలో ముగ్గులు వేస్తున్న యువతులు


షాద్‌నగర్‌లోని ఓ ఇంటి ఎదుట పాలపొంగు..


తలకొండపల్లి : ముగ్గులను తిలకిస్తున్న నాయకులు


నందిగామ : ఓ ఇంటి ముందు వేసిన ముగ్గు


షాద్‌నగర్‌లో మాంసం కొనుగోలు చేస్తున్న ప్రజలు


షాద్‌నగర్ అర్బన్ : పోటీలో గెలుపొందిన శ్రీలిఖితకు బహుమతి అందిస్తున్న సంస్కార భారతి సభ్యులు

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

● ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

చౌదరిగూడ, జనవరి 15(ఆంధ్రజ్యోతి): గ్రామీణ స్థాయి క్రీడాకారులు మంచి క్రీడా నైపుణ్యం కలిగి ఉంటారని, ప్రతీ ఒక్కరు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్లలో కొనసాగుతున్న పీపీఎల్ ప్రీమియర్ లీగ్ సీజన్ -5 క్రికెట్ పోటీలకు ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విన్నర్ జట్టుకు రూ.40 వేల ప్రైజ్ మనీ అందిస్తున్నట్లు ఎమ్మెల్సీ ప్రకటించారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలాధ్యక్షుడు హఫీజ్, శ్రీధర్‌రెడ్డి, కొందుర్గు మాజీ వైస్ఎంపీపీ రాజేష్ పటేల్, బంగారు రాములు, రామకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బాబురావు, వెంకటేష్, సత్యప్రమోద్, గణేష్, నర్సింహులు, బాల్‌రాజ్, మోతిలా ల్, శేఖర్, రాజేందర్‌రెడ్డి, గౌస్ నిర్వాహకులు ఉన్నారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలం జాకారంలో గ్రామస్తుల సహకారంతో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు గ్రామస్థులు బహుమతులు అందజేశారు. విన్నర్ జట్టు జాకారం కింగ్స్‌కు రూ.15 వేలు, ట్రోఫీని అందజేశారు. రావిరాల ఆర్‌పీఎల్ క్రికెట్ పోటీలో గెలుపొందిన జట్టుకు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు ట్రోఫీని అందజేశారు. రమేష్, శేఖర్, అంజ య్య, రాజు, శ్రీశైలం, రమేష్, మారుతి పాల్గొన్నారు. కాగా, గ్రామీణ యు వత క్రీడల్లో రాణించాలని ఎస్సై కృష్ణయ్య అన్నారు. కొందుర్గు మండలం పర్వతాపూర్‌లో పీపీఎల్-ప్రీమియర్ లీగ్ పోటీల్లో గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందజేశారు. బల్వంత్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్గనైజర్స్ కాశ మల్లేష్, ఆదిత్యగౌడ్, మెదటి బహుమతి దాత రాజశేఖర్‌రెడ్డి, రెండో బహుమతి దాత శ్రీనివాస్, రాఘవేందర్, ఆంజనేయులుగౌడ్ తదితరులున్నారు.


కడ్తాల్ : రావిచెడ్‌లో బహుమతులు అందజేస్తున్న నాయకులు

చేవెళ్ల : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని చేవెళ్ల ఇన్‌స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ అన్నారు. బుధవారం చేవెళ్ల మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్ తన తండ్రి శ్రీశైలం జ్ఞాపకార్థం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా ఆయన పాల్గొని బహుమతులు అందించారు. నాయకులు కృష్ణారెడ్డి, ఎమ్.వై రెడ్డి, మాజీసర్పంచులు వెంకటేశం గుప్తా, జహంగీర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

షాబాద్ : క్రీడలతో మానసిన ఉల్లాసం చేకూరుతోందని అక్షర టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ రాజుగౌడ్, చైర్మన్ పెంటయ్యగౌడ్‌లు అన్నారు. పెదవేడులో పీపీఎల్ సీజన్1 టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి నగదుతో పాటు బహుమతులు అందజేశారు. మాజీ సర్పంచ్ గొండ్ల శ్రీనివాస్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ నర్సింహగౌడ్, గ్రామస్తులు నవీన్‌గౌడ్, జనార్దన్‌గౌడ్, గోవర్దన్‌గౌడ్, శ్రీకాంత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : క్రీడలు స్నేహబంధాలు పెంపొందిస్తాయని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ప్యాక్స్ చైర్మన్ డి.చంద్రశేఖర్ అన్నారు. ఆకులమైలారంలో ఏపీఎల్ క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. విన్నర్ జట్టుకు చంద్రశేఖర్, రన్నర్‌కు బీఆర్ఎస్ నాయకులు శంకరి తిరుపతయ్యలు బహుమతులందజేశారు.

ఆమనగల్లు : ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధి చంద్రాయన్‌పల్లి తండాలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన వాలీబాల్ పోటీలు బుధవారం ముగిశాయి. చంద్రాయన్‌పల్లి తండాకు చెందిన సీపీటీ ఈగల్స్ టీం మొదటి బహుమతి రూ.10వేలు, సీపీటీ హనుమాన్‌సేన రెండవ బహుమతి రూ.6వేలు, చంద్రాయన్‌పల్లి చిన్న తండా సోనుసూద్ యూత్ ఫోర్స్ మూడో బహుమతిని రూ. 3 వేలు నిర్వాహకులు అందజేశారు. క్రీడలకు సహకరించిన సంఘసేవకుడు పాపిశెట్టి రామును సత్కరించారు. రాగ్య నాయక్, తులసీరామ్‌నాయక్, కళ్యాణ్ నాయక్, శ్రీధర్ నాయక్, తదితరులున్నారు.


చౌదరిగూడ : జాకారంలో ట్రోఫీని అందుకుంటున్న క్రీడాకారులు

కడ్తాల్ : రావిచెడ్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి బహుమతి రూ.25 వేలు, రెండో బహుమతి రూ.20 వేల నగదును నిర్వాహకులు అందజేశారు. మాజీ సర్పంచ్‌లు మహేందర్ రెడ్డి, విఠలయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ గోపాల్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు జగనార్దన్‌గౌడ్, రమేశ్, పారేశ, యాదయ్య, జితేందర్ రెడ్డి, శ్రీశైలం, నరేశ్, భూపతి,శ్రీను, మహేశ్, విక్రమ్, శ్రవణ్, తదితరులు ఉన్నారు.


యాచారం : తక్కళ్లపల్లిలో బహుమతులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మల్లేష్

యాచారం/తలకొండపల్లి : క్రీడల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నాయకుడు క్యామ మల్లేష్ అన్నారు. యాచారం మండలం తక్కళ్లపల్లిలో నాలుగు రోజులుగా కొనసాగిన క్రికెట్ పోటీల్లో భాగంగా విజేత జట్టుకు బుధవారం బహుమతి అందించారు. కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఎండీ హబీబొద్దీన్ తదితరులున్నారు. తలకొండపల్లి మండలంలోని వెల్జాల్‌లో క్రికెట్ పోటీల్లో విజేత జట్టుకు మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ బహుమతి అందించారు.

కడ్తాల్ : ఆత్మస్థైర్యం, పట్టుదల విజయానికి సోపానమని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ అన్నారు. కోర్నకొండ తండాలో మూడు రోజుల పాటు నిర్వహించిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. దశరథ్ నాయక్ హాజరై బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బుడియా బాపు టీమ్‌కు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.10వేల నగదు బహుమతి, రెండో బహుమతి తుల్జాభవాని టీమ్‌కు మాజీ వార్డుసభ్యులు సౌజన్యరాజు నాయక్ రూ.5వేలు అందించారు. అదేవిదంగా రేఖ్య తండాలో రేఖ్య తండా ప్రీమియర్ లీగ్‌లో విజేత జట్టుకు రూ.పాత్లావత్ శ్రీధర్ రూ.50వేలు నగదు బహుమతిని దశరథ్ నాయక్ చేతులమీదుగా కెప్టెన్ వినోద్ నాయక్‌కు అందజేశారు. రెండో బహుమతి కి వడ్యావత్ రఘువీర్ అందించిన రూ. 20 వేలు కెప్టెన్ శ్రీనుకు అందజేశారు. మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు రాములు, తదితరులున్నారు. అదేవిధంగా కడ్తాల మండలం గాన్గుమర్ల తండాలో జీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను బీ జే పీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు శంకర్‌నాయక్ ప్రారంభించారు. క్రీడాకారులకు టీషర్టులు సమకూర్చి అందజేశారు. మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, నాయకులు హరిచందర్ నాయక్, సేవ్యానాయక్, పాండునాయక్, శ్రీను, రాజు, పత్య, మునేశ్, బీక్య, మోహన్, తదితరులున్నారు.

ఘనంగా ఉప్పల వెంకటేశ్ జన్మదిన వేడుకలు


ఆమనగల్లులో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆమనగల్లు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ జన్మదిన వేడుకలు ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల, మండల కేంద్రాలలో అట్టహాసంగా నిర్వహించారు. ఆయాచోట్ల కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉప్పల ట్రస్ట్ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. నాయకులు కేక్‌లు కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి మొక్కలు నాటారు. ఉప్పల వెంకటేశ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌లు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు జర్పుల దశరథ్ నాయక్, అనురాధపత్యానాయక్, నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, నిర్మలశ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ యాదవ్, కంబాల పరమేశ్ , అర్జున్ రావు, శంకర్, గోపాల్ నాయక్, టిప్పుసుల్తాన్, బుచ్చిబాబు, అశోక్‌గౌడ్, గూడూరు లక్ష్మీనర్సింహ రెడ్డి, గంప వెంకటేశ్, జ్యోతయ్య, నాగిళ్ల జగన్, శంకర్, నర్సింహ, అంజి, శ్రీశైలం, ఖలీల్, నిరంజన్‌గౌడ్, సాయిలు, తులసీరామ్ నాయక్, గంప శ్రీను, సేవ్యనాయక్, తదితరులున్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

కడ్తాల్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): అధైర్యపడొద్దు అండగా ఉంటామని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన అన్నారు. కడ్తాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శివ బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న లక్ష్మీనర్సింహారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబానికి రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. నిరుపేదలు, బాధిత కుటుంబాలకు ప్రభుత్వాలు చేయూతనందించి ఆదుకోవాలని కోరారు. వారిలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు నర్సింహ, గురిగళ్ల రామచంద్రయ్య, ముత్తి కృష్ణ, మహేశ్, జంగయ్య, తదితరులు ఉన్నారు.

రైతుకు భరోసా

(5వ పేజీ తరువాయి)

వెళ్లనున్నారు. రెవెన్యూ గ్రామం, సర్వే నెంబర్ మ్యాప్‌లు గూగుల్ మ్యాప్‌లతో పోల్చి వ్యవసాయ యోగ్యం కాని భూములను తేల్చనున్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు..

రాళ్లు, రప్పలు, కొండలు, గుట్టలు ఉన్న భూములతో పాటు ప్రభుత్వం వివిధ అవసరాల కోసం సేకరించిన సాగుకు యోగ్యం కాని భూములకు రైతుభరోసా పంపిణీ చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిబంధనల మేరకు అధికారులు సర్వే చేపట్టనున్నారు. గ్రామ పంచాయతీ, మునిసిపాలిటీ, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ శాఖల నుంచి అందిన నివేదికల ఆధారంగా వెంచర్లుగా మారిన భూములను సర్వే అధికారులు పరిశీలించనున్నారు. అంతే కాకుండా వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను కూడా క్షేత్రస్థాయిలో తనిఖీ చేయనున్నారు. సంవత్సరాల తరబడి పంటల సాగు చేపట్టకుండా వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తిస్తారు. అంతే కాకుండా రోడ్ల నిర్మాణాలతో పాటు ఇతర అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూములను కూడా పరిశీలించనున్నారు. కొత్తగా ఏర్పాటైన వెంచర్లు, కాలనీలు, ఇళ్ల నిర్మాణమైన భూములతో పాటు పరిశ్రమలకు, గోదాములకు, ఇతర అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూములను కూడా వ్యవసాయ యోగ్యం కాని భూములుగా గుర్తించనున్నారు.

జిల్లాలోని భూముల వివరాలు

సాగు చేయని భూమి : 8,05,051 ఎకరాలు
అటవీ భూమి : 64,800 ఎకరాలు
బంజరు భూమి, సాగు చేయడానికి
పనికిరాని భూమి : 54,882 ఎకరాలు
వ్యవసాయేతరాలకు ఇచ్చిన భూమి : 1,84,082 ఎకరాలు
సాగు వ్యర్థాలు : 14,285 ఎకరాలు
శాశ్వత పచ్చిక బయళ్లు, మేత భూమి : 37,650
చెట్లు, పంటలు, ఇతర తోటల కింద ఉన్న భూమి : 9,825
ఇతర బీడు భూమి : 2,06,034 ఎకరాలు
సన్నకారు, చిన్నకారు రైతులు : (2.5 ఎకరాల లోపు) : 1,56,355
చిన్న రైతులు :(2.5 నుంచి 5 ఎకరల్లోపు) : 56,853
సెమి మీడియం రైతులు (5-10 ఎకరాలు) : 25,888
మధ్యతరహా రైతులు (10 నుంచి 25 ఎకరాలు) : 7,118
పెద్ద రైతులు : (25 ఎకరాల పై బడినవారు) : 744
2023 వానా కాలం సాగు : 3,47,989
2023-245 యాసంగి సాగు : 1,39,807
2024- వానకాలం సాగు ప్రణాళిక : 3,43,350

నేటి నుంచి సర్వే

ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నుంచి నిర్వహించే ఈ సర్వేలో వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొంటారు. ఏఈఓతో పాటు రెవెన్యూ శాఖ నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లేదా సీనియర్ అసిస్టెంట్ పాల్గొంటారు. పోర్టల్‌తో పాటు సంబంధిత శాఖల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా సర్వే నెంబర్ల వారీగా భూములను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. అనంతరం అర్హులను గుర్తిస్తారు.

పంచాయతీల్లో జాబితా ప్రదర్శన

సర్వే చేపట్టిన తర్వాత గ్రామ పంచాయతీల్లో జాబితాను ప్రదర్శించనున్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామ, వార్డు సభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల జాబితాలను ప్రదర్శించి చర్చిస్తారు. ఈ సందర్భంగా గ్రామ, వార్డు సభల ఆమోదం తీసుకుంటారు. ఎవరి నుంచైనా అభ్యంతరాలు వ్యక్తమైతే వాటిని స్వీకరించి పరిశీలిస్తారు. ఆమోదయోగ్యంగా ఉంటే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారు. గ్రామ సభ ఆమోదం పొందిన తర్వాత వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. జిల్లాలో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాల జాబితాను ఈనెల 25న ప్రభుత్వానికి నివేదించనున్నారు. ఈ జాబితా ఆధారంగా వ్యవసాయ యోగ్యం కాని భూములను మినహాయించి మిగిలిన భూముల రైతులకు రైతు భరోసా అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

క్రైం కార్నర్

భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య

కడ్తాల్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కడ్తాల మండల కేంద్రంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై వరప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. మండల కేంద్రానికి చెందిన సిద్దిగారి శివశంకర్‌కు మహబూబ్ నగర్ జిల్లా ఊర్కొండ మండలం జకినాలపల్లి గ్రామానికి చెందిన మౌనికతో 2024లో వివాహం జరిగింది. పెళ్లైన కొంత కాలం నుంచీ భార్యాభర్తలు తరచూ గొడవపడేవారు. మౌనిక వేరే వారితో ఫోన్‌లో మాట్లాడుతోందని భర్త శివశంకర్ అనుమానించేవాడు. ఈ క్రమంలో మౌనిక, శివశంకర్‌లు గొడవపడ్డారు. దాంతో శివశంకర్ తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెరువులోకి దూసుకెళ్లిన కారు

● త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

కేశంపేట, జనవరి 15(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఇప్పలపల్లి చెరువు కట్టపై నుంచి వెళ్తున్న కారు అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. వివరాల్లోకి వెళితే.. షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన మల్లేశ్వర్‌రావు మంగళవారం వేముల్‌నర్వలోని తన పౌల్ట్రీఫాంలో విధులు ముగించుకొని షాద్‌నగర్ వైపు కారులో వెళ్తున్నాడు. ఇప్పలపల్లి చెరువు కట్టపై అదుపుతప్పిన కారు వేగంగా చెరువులోకి దూసుకెళ్లింది. అయితే, అది విద్యుత్ స్తంభాలను ఢీకొట్టడంతో ప్రమాద తీవ్రత తగ్గింది. కాగా, మల్లేశ్వర్‌రావు కారులో నుంచి బయటకు దూకాడు. అనంతరం కారును చెరువులో నుంచి బయటకు తీసి షెడ్‌కు తరలించారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల సీజ్

కేశంపేట, జనవరి15 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను కేశంపేట పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. మండల పరిధిలోని కాకునూర్ గ్రామ శివారులోని మహాలింగేశ్వర స్వామి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో పోలీసులు దాడులు చేశారు. వాగు నుంచి మూడు ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్ యాజమానులు కమ్మరి నర్సింహాచారి, శాంతయ్య, కర్రోళ్ల రాజులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కేశంపేట సీఐ నరహరి తెలిపారు. ఎవరైనా సరే అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

యాచారం మాజీ ఎంపీటీసీ దశరథగౌడ్ మృతి


దశరథగౌడ్ (ఫైల్)

యాచారం, జనవరి 15(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ దశరథగౌడ్ బుధవారం మరణించారు. కాగా, ఆయన గత 8 నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగారు. రాష్ట్ర హోంశాఖ మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్‌కు ముఖ్య అనుచరుడు. ఎంపీటీసీగా గ్రామాభివృద్ధికి ఎంతగానో శ్రమించారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని టీడీపీ నాయకులు నక్క మహేందర్‌యాదవ్, నర్సింహ, మాజీ ఎంపీటీసీ కొంగరి జంగయ్య, కె.యాదయ్య, శ్రీనివాస్ తదితరులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల నివాళులర్పించారు.

గ్రంథాలయాన్ని ప్రారంభించండి

మహాప్రభో..!

(5వ పేజీ తరువాయి)

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే ఏడాది క్రితమే భవన నిర్మాణం పూర్తయినా ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదు. సదరు కాంట్రాక్టర్‌కు అదనపు బిల్లు రాకపోవడంతో ఏకంగా భవనానికి తాళం వేశాడు. ప్రస్తుతం గ్రంథాలయం అద్దె భవనంలో కొనసాగుతుంది. గ్రంథాలయ భవనానికి రూ.75లక్షలు మంజూరు చేసినా ఆ నిధులు సరిపోలేదు. కాంట్రాక్టర్ తన సొంత డబ్బును వెచ్చించి భవన నిర్మాణం పూర్తి చేశాడు. కాంట్రాక్టర్ ఖర్చు చేసిన డబ్బు ప్రభుత్వం నుంచి రాకపోవడంతో భవనానికి తాళం వేసుకుని వెళ్లిపోయాడు. మూడేళ్ల నుంచి గ్రంథాలయం అద్దె భవనంలో ఇరుకు గదుల్లో కొనసాగుతుండడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రంథాలయ నూతన భవనాన్ని ఇటీవల షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. నూతన భవనానికి వేసిన తాళం చూసి గ్రంథపాలకుడు జీవీ శ్రీనివాస్‌రాజును వివరాలు అడిగి తెలుసుకున్నాడు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే నూతన భవనాలు ప్రారంభానికి నోచుకోవడం లేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ రావాల్సిన బిల్లును వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

పోటీ పరీక్షల పుస్తకాలు బీరువాలకే పరిమితం

గ్రంథాలయానికి వచ్చిన పోటీ పరీక్షల పుస్తకాలు బీరువాలకే పరిమితమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పలు శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేస్తుండడంతో స్థానిక నిరుద్యోగ యువతీ, యువకులు పోటీ పరీక్షలు చదువుకునేందుకు వీలు లేకుండా పోతుంది. అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయం అరకొర వసతులు ఉండడంతో పాఠకులు వెనుదిరగాల్సి వస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

గ్రంథాలయాన్ని వెంటనే ప్రారంభించాలి



నూతన గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తి చేసుకుని ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయం అరకొర వసతులు ఉండడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే యువతీ, యువకులకు నిరాశే ఎదురవుతుంది. అధికారులు వెంటనే స్పందించాలి.

- కోస్గి శ్రీనివాస్, కౌన్సిలర్, కొత్తూర్ మున్సిపాలిటీ

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఆమనగల్లు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన తెల్గమల్ల బుచ్చయ్య ఇటీవల మృతి చెందాడు. బుధవారం మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు ఎగిరిశెట్టి సత్యం, మాజీ సర్పంచ్ గోదాదేవిలు బాధిత పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వ పరంగా తగిన సాయమందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

ఆమనగల్లు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఆమనగల్లు పట్టణంలోని శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో మంగళవారం రాత్రి మకర జ్యోతి సందర్భంగా పదునెట్టంబడి పూజా కార్యక్రమాలను అయ్యప్ప దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మకర జ్యోతి ప్రత్యక్షంగా కాగానే స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో అయ్యప్ప కొండ మార్మోగింది. గురుస్వాములు అయ్యప్ప భక్తిపాటలు పాడారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. నాయకులు చుక్క అల్లాజీగౌడ్, నాగిళ్ల అశోక్, యాదగిరి, కొండయ్య, నర్సింహ, యాదయ్య, శంషీ, వెంకటేష్, మహేశ్, నరేశ్, వెంకటేశ్, సిరి, ఆనంద్, శ్రీను, టిల్లు యాదవ్, నర్సింహ, అర్చకులున్నారు.